సాక్షి నంద్యాల

బుధవారం ၊ 29 ၊ నవంబర్ ၊ 2023



పరివార దేవుళ్లకు పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలాలయంలోని శనగల బసవన్నకు, బయలువీరభద్ర స్వామికి మంగళవారం శాస్త్రోక్తంగా అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించారు.



అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి మంగళవారం రాజమహేంద్రవరానికి చెందిన ఎస్.కన్నారావు రూ.1,00,116 విరాళంగా అందజేశారు.



పారిశ్రామిక విప్లవం

పత్తికొండలో టమాట ప్రాసెసింగ్ యూనిట్, జగదుర్తిలో టెక్స్‌టైల్ పార్క్, ఓర్వకల్లులో రెండు పరిశ్రమలఏర్పాటుకు బుధవారం సీఎం వైఎస్ జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. 8లో▸

న్యూస్‌రీల్

శాప్ చైర్మన్ పదవీకాలం పొడిగింపు



సిద్ధార్థ రెడ్డి

కర్నూలు (టౌన్): ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఈఏడాది జులై నెల 22 వ తేదీ నాటికి చైర్మన్ గడువు ముగిసింది. అయితే మరోసారి ఏడాది పాటు చైర్మన్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్న జీవో 241 జారీ చేశారు.

3న జాతీయ ఉపకార వేతన పరీక్ష

నంద్యాల(న్యూటౌన్): 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి జాతీయ ఉపకార వేతన పరీక్ష డిసెంబర్ 3న నిర్వహిస్తున్నట్లు డీఈఓ సుధాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థుల హాల్‌టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap. gov.in లో స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలల కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అయి తమ పాఠశాల విద్యార్థుల హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థులకు అందజేయాలన్నారు.

7న ఐటీఐ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

నంద్యాల టౌన్: ఏపీఎస్ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డిసెంబర్ 7వ తేదీన కర్నూలులో నిర్వహించే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాలని కర్నూలు జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ నజీర్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వారి సంబంధించిన ఒరిజినల్ మార్క్స్ లిస్ట్, కుల ధ్రువీకరణ పత్రం, దివ్యాంగ ధ్రువీకరణ పత్రం తదితర పత్రాలతో హాజరు కావాలన్నారు. డీజిల్ మోటర్ మెకానిక్ ట్రేడ్ అభ్యర్థులు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, వాటర్ మెకానిక్, ఎలక్ట్రిషన్, వెల్డర్, పెయింటర్ అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య హాజరు కావాలన్నారు. వివరాలకు 08518-257025ను సంప్రదించాలన్నారు.

సుంకేసుల నుంచి కొనసాగుతున్న వరద

శ్రీశైలంప్రాజెక్ట్: సుంకేసుల జలాశయం నుంచి మూడు రోజులుగా శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వస్తోంది. మంగళవారం సుంకేసుల నుంచి 2,687 క్యూసెక్కుల వరద నీరు విడుదలైంది. జలాశయం నుంచి దిగువ ప్రాంతాలకు సోమవారం నుంచి మంగళవారం వరకు 3,815 క్యూసెక్కుల నీరు విడుదలైంది. ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో 0.091 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి 188 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతలకు 2,400 క్యూసెక్కులు, ముచ్చుమర్రి ఎత్తిపోతలకు 245, హంద్రీనీవా సుజలస్రవంతికి 900 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మంగళవారం సాయంత్రానికి జలాశయంలో 60.1000 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



కృష్ణగిరి మండలం అలంకొండ గ్రామానికి చెందిన ఈ రైతు పేరు కోయికొండ ఈశ్వరయ్య. ఇతనికి బోయినాల, కూర్మగిరి చెరువుల కింద 3.5 ఎకరాలుంది. ఆగస్టు నెలలో కురిసిన అరకొర వర్షాలపై ఆధారపడి వరినారు వేశాడు. వర్షాభావంతో అతికష్టం మీద నాటేశాడు. వర్షాలు లేక, చెరువులో నీరు లేకపోవడంతో వరి ఎండిపోయే పరిస్థితి. ఈక్రమంలో హంద్రీ–నీవా నీటిని చెరువులకు మళ్లించడం, ఆ నీటిని వాడుకోవడంతో పైరు కళకళలాడుతోంది. మంచి దిగుబడి వస్తుందని ఈశ్వరయ్య సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఈ ఫొటోలోని రైతు పేరు వీరశేఖర్. వెల్దుర్తి మండలం బోగోలు వాసి. ఈయనకు 5 ఎకరాల పొలం ఉంది. కంది, సజ్జ, ఆముదం సాగు చేశాడు. వర్షాభావంతో నీరు లేక సజ్జ, ఆముదం పంటలు ఎండిపోయాయి. బోగోలుకు హంద్రీ–నీవా నీరు రావడంతో కందిని పూర్తిగా కాపాడుకున్నాడు. మరో 3 ఎకరాల్లో ఆరుతడి పంటగా 10 రోజుల కిందట వేరుశనగ సాగు చేశాడు. సజ్జ, ఆముదంలో వచ్చిన నష్టం నుంచి బయటపడతానని ధైర్యంగా ఉన్నాడు.




నీరు రావడంతో కళకళలాడుతున్న వరి పైరు

చెరువులు నింపి.. కరువును తరిమి

సీఎం వైఎస్ జగన్ సంకల్పం.. సస్యశ్యామలం

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 68 చెరువులకు హంద్రీ–నీవా నీరు
- ఈ నీటితో ఎండుతున్న పైర్లకు జీవం
- రబీలో ఆరుతడి పంటలు, కూరగాయల సాగు
- రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో రైతుల ఇంట ఆనందాల పంట



కృష్ణగిరి మండలం అలంకొండ వద్ద డెలివరీ చాంబర్



హంద్రీ–నీవా నీటితో నిండిన చెరువు

సాక్షిప్రతినిధి కర్నూలు: కరువు దెబ్బ తప్పదని, ఈ ఏడాది నష్టాల ఊబిలో కూరుకుపోతామేమోననే ఆందోళనలో ఉన్న పశ్చిమప్రాంత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం దన్నుగా నిలిచింది. వర్షాభావంతో ఎండిపోయే పరిస్థితులో ఉన్న పైర్లను కాపాడింది. వర్షాలు లేక, పంటలు సాగు చేయని రైతుల ఆశలకు జీవం పోసింది. రబీలో పంటలసాగుకు నీటి అవకాశాలు కల్పించింది. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం అలంకొండ నుంచి 68 చెరువులకు రాష్ట్ర ప్రభుత్వం హంద్రీ–నీవా కాలువ నుంచి 1.23 టీఎంసీ నీటిని ఇచ్చింది. సకాలంలో నీరు రావడంతో ఎండిపోతాయనుకున్న పైర్లు పచ్చగా కళకళలాడుతున్నాయి. మరో వైపు పంటలు సాగు చేయని రైతులు కూడా చెరువులకు నీరు రావడంతో ధైర్యంగా సాగు చేస్తున్నారు. మల్యాల నుంచి కృష్ణగిరిలోని పందికోన రిజర్వాయర్ వరకు హంద్రీ–నీవా కాలువ సమీపంలోని రైతుల ఇంట సంతోషాల పంట పండుతోంది. అలాగే నంద్యాల, కర్నూలు జిల్లాలలోని 68 చెరువుల పరిధిలోని రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేస్తున్నారు.

రైతుకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్

కర్నూలు, నంద్యాల జిల్లాలో 2019 నుంచి నాలుగేళ్ల పాటు సమృద్ధిగా వర్షాలు కురిశాయి. రైతులు ఏడాదికి రెండు పంటలు పండించారు. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తాయి. దీంతో రైతులు డీలాపడ్డారు. ఈ క్రమంలో రెండు జిల్లాలలో 68 చెరువులను కృష్ణాజలాలను నింపి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారు. అయితే ప్రజాప్రతినిధులు, అధికారులు మరో 9 చెరువులను జాబితాలో చేరిస్తే బాగుంటుందని సిఫార్సు చేశారు. ఏమాత్రం ఆలోచించకుండా ఇందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో 77 చెరువులకు నీళ్లిచ్చే పనులకు ఉపక్రమించారు. పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండలంలోని హంద్రీ–నీవా కాలువ పక్కన అలంకొండ దగ్గర పంప్‌హౌస్ నిర్మించారు. అక్కడి నుండి 5.6 కిలోమీటర్ల దూరంలో కటారుకొండపై డెలివరీ పాయింట్ ఏర్పాటు చేశారు. అక్కడ మూడు గ్రావిటీ పైప్‌లైన్ ద్వారా దిగువను నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీటిని ప్రారంభించారు. ఈ నీటిని డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాలలోని 9 మండలాలలోని 68 చెరువులు నింపారు. చెరువు సామర్థ్యంలో 75 శాతం నీటిని విడుదల చేశారు.

కరువు లేకుండా పంటలకు సాగునీరు

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఖరీఫ్, రబీలో కంది, మిరపతో పాటు పలు రకాలు పంటలు సాగు చేశారు. వర్షాలు రాకపోవడంతో పైర్లు ఎండిపోయే పరిస్థితులు తలెత్తాయి. అప్పుడప్పుడు వర్షం వచ్చినా పెద్దగా ఉపయోగపడలేదు. రైతుల దిగులును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హంద్రీ–నీవా నీటిని చెరువులకు పంపింది. ఈ నీటితో రైతులు పంటలు కాపాడుకున్నారు. చెరువులకు నీరు రావడంతోసమీప ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరిగాయి. దీంతో బోర్ల ద్వారా స్ప్రింక్లర్లు, డ్రిప్ ద్వారా పంటలకు నీరు అందిస్తున్నారు. చెరువులకు నీళ్లు వచ్చాయనే ధీమాతో వేరుశనగ, పొద్దుతిరుగుడు, కూరగాయలు లాంటి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. చెరువులకు నీరిచ్చే పథకం ద్వారా తొమ్మిది మండలాల్లో 10,138 ఎకరాల ఆయకట్టును అధికారులు స్థిరీకరించారు. భూగర్భజలాలు పెరగడంతో ఒక ఎంఎస్ఎఫ్‌టీ(మిలియన్ క్యూబిక్ ఫీట్) నీటితో 20 ఎకరాలు సాగు చేయవచ్చు.

తొలిదశలో 68 చెరువులకు నీరు

పథకంలో మొత్తం 77 చెరువులు ఉన్నప్పటికీ 68 చెరువులు తొలిదశలో పూర్తి చేసి నీటితో నింపారు. మూడు చెరువులు కటారుకొండ కంటే ఎత్తులో ఉన్నాయి. వీటికి గ్రావిటీ ద్వారా నీరు ఇవ్వడం సాధ్యం కాదు. దీంతో ఎత్తిపోసేందుకు ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. అనుమతులు రాగానే ఈ పనులు పూర్తి చేయనున్నారు. తక్కిన 3 చెరువులు సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా వాయిదా పడ్డాయి.

హంద్రీ–నీవా నీటితో నిండిన చెరువులు నియోజకవర్గాల వారీగా..

నియోజకవర్గం	చెరువుల సంఖ్య	ఆయకట్టు ఎకరాలలో	సామర్థ్యం (ఎంసీఎఫ్‌టీ)
డోన్	36	4,280	726
పత్తికొండ	36	5,783	979
ఆలూరు	3	197	49
పాణ్యం	2	156	63
మొత్తం	77	10,415.49	1,816.80

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో..

మండలం	చెరువుల సంఖ్య	ఆయకట్టు	సామర్థ్యం (ఎంసీఎఫ్‌టీ)
డోన్	17	2,484	466
ప్యాపిలి	19	1,797	260
మొత్తం	36	4,280.25	725.57

భూగర్భ జలాలు పెరిగాయి



హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని 77 చెరువులకు కృష్ణా జలాలను అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టును ఇటీవలే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జాతికి అంకితం చేశారు. ప్రస్తుతం 55 చెరువులలో 60 శాతానికి పైగా నీటిని నిల్వ చేశాం. ఇందులో 19 చెరువులకుపైగా 100 శాతం నింపాం. మిగిలిన వాటిలో రెండు చెరువులు మినహా మిగిలిన వాటన్నింటికీ ఈ నెల చివరిలోపు నీటిని సరఫరా చేయనున్నాం. చెరువులను నింపడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. బావులు, బోర్ల కింద రైతులు వివిధ పంటలు సాగు చేసుకుంటున్నారు.

– రెడ్డి శేఖర్ రెడ్డి, జల వనరుల శాఖ కర్నూలు సర్కిల్, పర్యవేక్షక ఇంజినీర్

సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం



అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

అవుకు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవుకు టన్నెల్‌ను జాతికి అంకితం చేసేందుకు ఈనెల 30వ తేదీన అవుకు రానున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే హెలిపాడ్, టన్నెల్ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ వరకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. హెలిపాడ్ వద్ద నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మంగళవారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. దాదాపు 9 అడుగుల ఎత్తులో టన్నెల్‌ను చూడటానికి ఏర్పాటు చేస్తున్న వ్యూ పాయింట్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే పైలాన్, వ్యూ పాయింట్‌కు చుట్టూ బారికేడ్ల ఏర్పాటుపై సూచనలు చేశారు. పైలాన్ వద్ద ఏర్పాటు చేయాల్సిన వీఐపీ, ఫొటో గ్యాలరీ గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రోడ్డు వెడల్పు 15 మీటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, దుమ్ము లేవకుండా వాటర్‌తో క్యూరింగ్ చేయాలని టన్నెల్ ప్రతినిధులకు సూచించారు. ఆయా శాఖలకు అప్పగించిన పనులను సమర్థవంతగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో ఇరిగేషన్ శాఖ సీఈ కబీర్ బాషా, ఎస్ఈ చెంగయ్య, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ శ్రీహరి, ఎస్సార్బీసీ, ఆర్అండ్‌బీ ఈఈలు సురేష్ బాబు, శ్రీధర్ రెడ్డి, తదితర అధికారులు ఉన్నారు.

బాబు మోసం.. భూమా విలాపం

- మరోసారి బయటపడిన చంద్రబాబు కరివేపాకు రాజకీయం
- టీడీపీ ఇన్‌చార్జ్ పదవి నుంచి భూమా బ్రహ్మానందరెడ్డి తొలగింపు
- పార్టీకి సేవలు చేసినా గుర్తించని అధిష్టానం
- బాబు తీరుపై మండిపడుతున్న భూమా అనుచరులు

సాక్షి, నంద్యాల: వెన్నుపోటు, కుటిల, మోసం రాజకీయాలకు పేటెంట్ పొందిన టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి తన మార్క్ రాజకీయంతో నంద్యాల టీడీపీలో ముసలం రేగింది. కరివేపాకులా వాడుకుని వదిలేయడంలో తన తరవాతే ఎవరైనా అన్న విమర్శలను నిజం చేశారు. నాలుగున్నరేళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డికి ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా ఉన్నఫళంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి నుంచి తొలగించి మరొకరికి బాధ్యతలు అప్పగించారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేసిన భూమా బ్రహ్మానందరెడ్డి ఓడిపోయారు. అప్పటి నుంచి ఆయనే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. స్థానికంగా టీడీపీ మూడు వర్గాలుగా చీలిపోయినా తన శక్తి మేరకు కార్యక్రమాలను చేపడుతూ పార్టీ ఉనికిని చాటారు. నాలుగున్నరేళ్లుగా టీడీపీ పిలుపునిచ్చే కార్యక్రమాల కోసం రూ. కోట్లలో డబ్బులు ఖర్చుపెట్టుకున్నారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రను విజయవంతం చేసేందుకు భారీగానే డబ్బు ఖర్చు పెట్టుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా భూమాను ప్రకటించాలని ఆయన వర్గం డిమాండ్ చేసినా పార్టీ అధిష్టానం పట్టించుకోలేదు. కాగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును నంద్యాలలోనే అరెస్ట్ చేశారు. ఆయన అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన అన్ని కార్యక్రమాల్లోనూ భూమా పాల్గొంటూ వచ్చారు. నాలుగేళ్లుగా పార్టీ కోసం కష్టపడుతూ, డబ్బులు ఖర్చు పెట్టుకున్నా ఎన్నికలకు ఐదు నెలలు ముందు ఇప్పుడు ఇన్‌చార్జ్‌గా తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. కనీస సమాచారం ఇవ్వకుండా ఫరూక్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించడంపై పార్టీ అధిష్టానంపై మండిపడుతున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి భూమా బ్రహ్మాన్ని తప్పించేందుకు జిల్లాకు చెందిన ఓ నేత తీవ్రంగా ఒత్తిడి తెచ్చారనే విమర్శలు ఉన్నాయి. భూమాకు టికెట్ ఇస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ తాను సహకరించనని చెప్పడంతోనే పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇన్నేళ్లు పార్టీ కోసం కష్టపడితే తమను గౌరవించే పద్ధతి ఇదా అంటూ బ్రహ్మానందరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబును నమ్మి మోసపోయామంటూ కార్యకర్తలతో తన గోడును వెళ్లబోసుకున్నట్లు సమాచారం.

పార్టీ పదవులకు రాజీనామా?

భూమా బ్రహ్మానందరెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తప్పించడంపై ఆయన వర్గం మండిపడుతున్నారు. అధిష్టానం నిర్ణయానికి నిరసనగా పార్టీ పదవులకు రాజీనామా చేస్తామని ప్రకటించారు. టీడీపీ ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పదవులను వదులుకునేందుకు సిద్ధపడ్డారు. అయితే భూమా బ్రహ్మం స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఆయన ఇంటి వద్దకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు చేరుకుని రాజీనామా లేఖలను అధిష్టానానికి పంపేందుకు సిద్ధమయ్యారు. దీంతో భూమా తమ కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడి.. ఎవరూ తొందరపడొద్దని, కొద్ది రోజులు వేచి చూద్దామని చెప్పడంతో నాయకులు సద్దుమణిగారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు

- క్యాథలాబ్ మిషన్‌ను ప్రారంభించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



క్యాథలాబ్ మిషన్‌ను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన, జెడ్పీ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్సీ, మేయర్, ఎమ్మెల్యేలు

కర్నూలు(హాస్పిటల్): కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.6.5కోట్లతో ఏర్పాటు చేసిన క్యాథలాబ్ మిషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అలాగే రూ.3.5కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ మిషన్‌ను, బ్లడ్‌బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాథలాబ్‌తో గుండె, మూత్రనాళాలు, రక్తనాళాల్లో ఏర్పడ్డ పూడికలను గుర్తించవచ్చన్నారు. సీటీ స్కాన్ 360 డిగ్రీల కోణంలో రోగి అంతర్భాగాలను స్కాన్ చేసి చూపిస్తుందన్నారు. టీడీపీ హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ నిర్మించలేదని, ప్రస్తుతం ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామన్నారు. వీటికి వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, కర్నూలు ఎంపీ డాక్టర్ ఎస్. సంజీవ కుమార్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం, కర్నూలు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ పి. సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వి. వెంకటరంగారెడ్డి, ఏపీఎంఎస్ ఐడీసీ ఈఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మ రక్షణ అందరి బాధ్యత



భక్తులను ఆశీర్వదిస్తున్న శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ

కర్నూలు కల్చరల్: సనాతన వైదిక ధర్మ రక్షణ అందరి బాధ్యత అని శ్రీ విశాఖ శారదా పీఠాధిపతులు (ఉత్తరాధికారి) శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. స్వామీజీ మంగళవారం సూర్య నారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. పరమేశ్వరుడికి ప్రీతికరమైనటువంటి రుద్ర మంత్రాలతో జలాభిషేకం, బిల్వార్చన, మహా మంగళ హారతి నిర్వహించారు. శ్రీ సూర్య దత్త గోసంరక్షణ శాలను సందర్శించి శ్రీకృష్ణ పరమాత్మకు, గోవులకు పూజలు నిర్వహించారు. గోమాతలకు పండ్లు, కూరగాయలు తినిపించారు. అనంతరం భక్తులను ఆశీర్వదించి అనుగ్రహ భాషణం చేశారు.





మళ్లీ సీఎంను చేసి రుణం తీర్చుకుంటాం

మాది నిరుపేద కుటుంబం. మాకు మగ్గమే జీవనాధారం. నేను, నా భార్య వెంకట సుబ్బమ్మ ఇద్దరం మగ్గం నడుపుతున్నాం. మాకు రోజుకు రూ.400 కూలీ వస్తుంది. ఇద్దరి సంపాదనతో అతి కష్టం మీద జీవనం సాగుతుంది. మాకు ఇద్దరు కూతుర్లు. జగనన్న ప్రభుత్వంలో మాలాంటి చేనేతలకు ఎంతో మేలు జరిగింది. నేతన్న నేస్తం పథకం కింద ఏటా రూ.24 వేలు ఇస్తున్నారు. ఐదేళ్లకు గాను రూ.1,20,000 మా ఖాతాలో జమ అయ్యింది. నా చిన్న కామార్తె ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఇంజినీరింగ్ రెండవ సంవత్సరం చదువుతోంది. ఇంటర్ చదువుతున్నప్పుడు అమ్మఒడి పథకం కింద ప్రతి సంవత్సరం రూ.15 వేలు అందింది. దాదాపు మా కూతురు చదువు నిమిత్తం రూ.85,000 వేలు సాయం అందింది. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఇప్పుడు మా కుటుంబం సాఫీగా సంతోషంగా నడుస్తుంది. కరోనా కష్టకాలంలో ప్రభుత్వ సాయం వెలకట్టలేనిది. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించి రుణం తీర్చుకుంటాం.

– దండే బాల కేశం, ముక్కమల్ల గ్రామం, సంజామల మండలం

జగనన్న సాయం మరువలేనిది..



ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన దివ్యాంగుడు శ్రీనివాసులు (ఫైల్)



నేడు మూడుచక్రాల మోటార్ సైకిల్‌పై పేపర్ పంచుతూ..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతో మంది పేదలు సంక్షేమ పథకాలు అందుకున్నారు. అందులో నేను ఒకడిని. 2017 నవంబర్ నెలలో ప్రజా సంకల్పయాత్ర మండల కేంద్రం దొర్నిపాడుకు వచ్చినప్పుడు దివ్యాంగుడు అయినా నేను స్వయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలిశాను. నా సమస్యలను చెప్పుకున్నాను. ట్రై సైకిల్ ఇప్పించాలని వేడుకున్నాను. ఎంతో ఆప్యాయంగా కింద కూర్చొని నా సమస్యలు వింటూ 'తప్పని సరిగా సాయం చేస్తా.. ధైర్యంగా ఉండూ' అని భరోసా ఇచ్చారు. అనుకున్నట్లే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చింది. ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి అన్న గెలిచారు. కొన్ని రోజుల తర్వాత ట్రై సైకిల్‌కు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా. నా భుజం తట్టి మూడు చక్రాల బైక్ మంజూరు చేయించారు. గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను. రెండు కాళ్లు లేక నడవాలన్నా చేతులతోనే వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఎంతో ధైర్యంగా స్కూటీపై వెళ్తున్నా. ఓ వైపు పంక్చర్ షాపు నడుపుతూనే మరో వైపు ఉదయాన్నే పేపర్ బాయ్‌గా పని చేస్తున్నాను. నా జీవితం పూర్తిగా మారి పోయింది. జగనన్న చేసిన సాయం ఎప్పటికీ మరువలేనిది. ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నారు. మళ్లీ జగనన్ననే గెలవాలి.

– శ్రీనివాసులు, క్రిష్టిపాడు, దొర్నిపాడు మండలం

క్లుప్తంగా

మహానంది శివారులో చిరుత సంచారం

మహానంది:మహానంది నుంచి గాజులపల్లె వెళ్లేమార్గంలో ఉన్న పార్వతీపురం కాలనీ శివారు సమీపంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.పక్కనే నల్లమల అడవి ఉండటంతో ఇటీవల ఎలుగుబంట్లు సంచరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా సోమవారం రాత్రి చిరుతపులి కనిపించినట్లు చెప్పారు.రాత్రి వేళల్లో నల్లమల శివారు ప్రాంతాల్లో ప్రజలు సంచరించొద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.

తెలంగాణలో ఓటు ఉన్న హెచ్‌ఆర్‌సీ ఉద్యోగులకు 30న సెలవు

కర్నూలు(సెంట్రల్) : తెలంగాణలో ఓటు హక్కు ఉన్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(హెచ్‌ఆర్‌సీ) ఉద్యోగులకు 30వ తేదీన సెలవును మంజూరు చేస్తున్నట్లు ఆ సంస్థ విభాగాధికారి బొగ్గర తారక నరసింహకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసంస్థ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామ మూర్తి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

నాటు కోళ్లు అపహరణ

కొత్తపల్లి: మండలంలోని సింగరాజు పల్లె గ్రామంలో వ్యవసాయ కల్లంలో ఉన్న 8 నాటు కోళ్లను మంగళవారం దొంగలు అపహరించారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన పరమేశ్వర రెడ్డి అనే రైతు గ్రామ శివారుల్లోని ప్రభుత్వ పాఠశాల పక్కన వ్యవసాయ కల్లంలో నాటుకోళ్లను పెంచుకుంటున్నాడు. మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి మేతమేస్తున్న కోళ్లపై వలవేసి వాటిని పట్టుకొని ఉడాయించారని బాధిత రైతు వాపోయాడు. దొంగతనానికి పాల్పడిన వారిని వెంబడించినా ఫలితం లేకపోయిందన్నారు. బాధిత రైతు పరమేశ్వరరెడ్డి స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యతో గొడవ పడి ఆత్మహత్య

కర్నూలు: భార్యతో గొడవ పడి కర్నూలు గురుబ్రహ్మనగర్‌లో నివాసముంటున్న వడ్డె సందీప్ (23) ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతపురం జిల్లా కణేకల్ మండలం హనుమాపురం గ్రామానికి చెందిన లలిత, నారాయణస్వామి దంపతుల కుమారుడు వడ్డె సందీప్ తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందడంతో తాత వడ్డె సన్నప్పయ్య దగ్గర పెరిగాడు. మూడేళ్ల క్రితం ఉరవకొండ గ్రామానికి చెందిన నేసె త్రివేణిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. బంధువులు ఎవరూ చేరదీయకపోవడంతో మకాం కర్నూలుకు మార్చి గురుబ్రహ్మనగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. కుటుంబ పోషణ విషయంలో భార్యాభర్తలు తరచూ గొడవ పడుతుండేవారు. మంగళవారం ఉదయం కూడా సందీప్ భార్యతో గొడవ పడి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తలుపులు బిగించుకుని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకున్నాడు. కొద్దిసేపటికి కుటుంబ సభ్యులు కనుగొని తలుపులు బద్దలుకొట్టి ఉరి నుంచి సందీప్‌ను తప్పించి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భార్యతో గొడవ పడి తన మనవడు సందీప్ ఆత్మహత్య చేసుకున్నట్లు తాత వడ్డె సన్నప్పయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాల్గో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

పారిశ్రామిక విప్లవం.. ఉపాధి వికాసం

- ఉమ్మడి కర్నూలు జిల్లాకు నాలుగు పరిశ్రమలు
- నేడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సీఎం జగన్
- పత్తికొండలో టమాట ప్రాసెసింగ్ యూనిట్, జగదుర్తిలో టెక్స్‌టైల్ పార్క్
- ఓర్వకల్లులో రెండు భారీ పరిశ్రమలకు శంకుస్థాపన
- గుట్టపాడులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- మెరుగుపడనున్న ఉపాధి అవకాశాలు



పత్తికొండ మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన పంట దిగుబడి (ఫైల్)

కర్నూలు(అగ్రికల్చర్): స్థానిక వనరుల ఆధారంగా, యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా నూతన పరిశ్రమల ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పారిశ్రామిక విప్లవంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు పరిశ్రమలు వచ్చేస్తున్నాయి. నాలుగు పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఈనెల 29వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. పత్తికొండలో టమాట ప్రాసెసింగ్ యూనిట్, డోన్ నియోజకవర్గం జగదుర్తి గ్రామంలో టెక్స్‌టైల్ పార్క్, ఓర్వకల్లో రూ.380 కోట్లతో నెలకొల్పే రెండు భారీ పరిశ్రమల ఏర్పాటుకు కూడా వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. వీటితో పాటు ఓర్వకల్లు మండలం గుట్టపాడులో 220 ఎకరాల్లో ఏర్పాటు కానున్న ఇండస్ట్రియల్ పార్క్‌ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు కర్నూలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ డాక్టర్ సృజనతో పాటు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొననున్నారు. ఇందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇటీవలనే ఆదోని మండలంలో మిల్లెట్స్ సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సీఎం వర్చువల్‌గా భూమి పూజ చేశారు. తాజాగా పలు పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్నారు. ఈ క్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తీసుకున్న చొరవతో టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు సాకారం అవుతోంది.

దశాబ్దాల నాటి కల.. నెరవేరుతున్న వేళ

పత్తికొండలో టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు అనేది దశాబ్దాల నాటి కల. ప్రతి ఎన్నికల్లోనూ టీడీపీ హామీ ఇస్తున్నా కార్యరూపం దాల్చలేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 8 వేల ఎకరాల్లో పంటను సాగు చేస్తారు. కాగా టమాటకు గిట్టుబాటు ధర లభించక ఏటా రైతులు నష్టపోతునే ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత టమాట రైతుల అభ్యున్నతికి చర్యలు చేపట్టింది. హామీ ఇచ్చిన కొన్ని నెలల్లోపే ఉత్తర్వులు జారీ చేయడం, శంకుస్థాపన కూడా చేస్తుండటం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ప్రాసెసింగ్ యూనిట్‌కు అవసరమైన భూమిని పత్తికొండ సమీపంలోనే 3.60 ఎకరాలు కేటాయించింది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి ఈ భూమిని అడ్వాన్స్ పొజిషన్ కూడా ఇవ్వడం విశేషం. టమాట ప్రాసెసింగ్ సెంటరు రూ.12.05 కోట్లతో నెలకొల్పనున్నారు. ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన భవనాలు నిర్మించేందుకు రూ.4 కోట్లు, మిషనరీలకు రూ.7 కోట్లు, మిగిలిన నిధులు ఇతర ఖర్చులకు వినియోగిస్తారు.

రెండు పరిశ్రమలు.. వెయ్యి మందికి ఉపాధి

ఓర్వకల్ మండలంలో నెలకొల్పే రెండు భారీ పరిశ్రమలతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు వెయ్యి మందికి అవకాశాలు ఉన్నాయి. సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ 25 ఎకరాల్లో పార్మాసూటికల్స్(మందులు) తయారు చేయడానికి రూ.280 కోట్ల పెట్టుబడి పెడుతోంది. ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల 850 మందికి ఉపాధి లభిస్తుంది. అలాగే ఆర్‌పీఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ 11 ఎకరాల్లో న్యూట్రాషుటికల్స్ ఉత్పత్తికి ప్రత్యేక పరిశ్రమను నెలకొల్పనుంది. ఇందుకు రూ.90 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీంతో 285 మందికి ఉపాధి లభించనుంది.

220 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్....

ఓర్వకల్లు మండలం గుట్టపాడు దగ్గర 220 ఎకరాల్లో ఎంఎస్‌ఈ క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. దీనికి ముఖ్యమంత్రి బుధవారం వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేయనున్నారు. జిల్లాలో అన్ని రకాల పంటలు ఉండటం, ఖనిజ సంపద లభిస్తుండటంతో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఏర్పడింది. ఈ భూముల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏపీఐఐసీ కల్పిస్తోంది. ఈ మేరకు రూ.2110 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారు. ఓర్వకల్‌లో విమానాశ్రయం ఏర్పాటు కావడం, జాతీయ రహదారి (ఎన్‌హెచ్-40) పోవడం, రైలు మార్గం దగ్గరలోనే ఉండటంతో పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్క్ చక్కగా తోడ్పడుతోంది.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలోని జగదుర్తిలో టెక్స్‌టైల్ పార్క్ రూపుదిద్దుకుంటోంది. మౌలిక సదుపాయాల కల్పనలో డోన్ నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉంది. తాజాగా టెక్స్‌టైల్ పార్క్ కూడా ఏర్పాటు అవుతుండటం విశేషం. ఎంఎస్‌ఈ క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు కింద ఈ పార్క్ నెలకొల్పనున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ. 8.58 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారు.

టమాట రైతుల కష్టాలు తొలిగినట్లే



పత్తికొండలో టమాట జ్యూస్ ఇండస్ట్రీస్ నెలకొల్పి రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలనేది దశాబ్దాలుగా ప్రతిపాదన ఉంది. ఇపుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి టమాట ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పుతుండటం హర్షణీయం. మాకు 2 ఎకరాలు మాత్రమే భూమి ఉంది. మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాము. ఏటా ఒకటిన్నర ఎకరాల నుంచి 2 ఎకరాల వరకు టమాట సాగు చేస్తున్నాం. గిట్టుబాటు ధరలు లభించక నష్టపోతున్నాం. టమాట రైతులను ఇంతవరకు ఎవ్వరు పట్టించుకోలేదు. ఇపుడు వైఎస్ఆర్ ప్రభుత్వం టమాట ప్రాసెసింగ్ సెంటర్ భూమి పూజ కూడా నిర్వహిస్తుండటం శుభపరిణామం. ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభమైతే ఈ ప్రాంత టమాట రైతుల కష్టాలు తొలిగినట్లే. – జి.పక్కీరప్ప, గిరిగిట్ల, తుగ్గలి మండలం

నేడు భూమి పూజ



పత్తికొండ సమీపంలో టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇటీవలనే జీవో ఆర్‌టీ నెంబరు 739 జారీ చేసింది. 3.60 ఎకరాల్లో రూ.12.05 కోట్లతో టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది. దీనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా భూమి పూజ నిర్వహించనున్నారు. ప్రాసెసింగ్ యూనిట్ అనేది టమాట రైతుల ఏళ్ల నాటి కల. ఇపుడు ఈ కల నెరవేరే అవకాశం ఏర్పడింది. దీంతో టమాట రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం కూడా ఉంది.

– ఉమాదేవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ

పొలం తగాదాలో ఒకరు మృతి



మృతి చెందిన నాగార్జున

కొలిమిగుండ్ల: అనంతపురం జిల్లా యల్లనూరు మండలం మేడికుర్తి గ్రామంలో పొలం తగాదా విషయంలో చోటు చేసుకున్న గొడవలో ఒకరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. మేడికుర్తికి చెందిన నాగార్జున (35) కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లెకు చెందిన దేవిని ఎనిమిదేళ్ల క్రితం వివాహం చేసుకొని ఇక్కడే నివాసం ఉంటున్నాడు. తుమ్మలపెంట సమీపంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. డ్యూటీకి సెలవు కావడంతో పని నిమిత్తం తాడిపత్రికి వెళ్లాడు. స్వగ్రామంలో పొలం వద్ద గట్టు విషయంలో గొడవ జరుగుతుందని కుటుంబ సభ్యులు ఫోన్‌లో విషయం చెప్పడంతో అక్కడి నుంచి మేడికుర్తికి వెళ్లాడు. అప్పటికే నాగార్జున కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకున్నారు. నాగార్జున నేరుగా పొలం వద్దకు వెళ్లి తమ కుటుంబ సభ్యులపై ఎందుకు దాడి చేశారని ప్రశ్నించడంతో వెంకటరెడ్డి గడ్డపారతో తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడి కిందపడిపోయాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

రేపు కనకదాసు జయంతి

కర్నూలు (అర్బన్): భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను ఈనెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించేందుకు చర్య లు చేపట్టినట్లు జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారిణి పి.వెంకటలక్ష్మమ్మ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆధ్వర్యంలో స్థానిక బి.క్యాంప్‌లోని బీసీ భవన్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అక్కడే ఉన్న కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవంలో కురువ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలతో పాటు బీసీ వర్గాలకు చెందిన వారంతా పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

జిల్లా సరిహద్దులో మద్యం దుకాణాల బంద్

కర్నూలు: జిల్లా సరిహద్దులో ఉన్న మూడు ప్రభుత్వ మద్యం దుకాణాలు మూసివేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర సరిహద్దుకు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న మద్యం దుకాణాలు మూసివేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు కర్నూలు సమీపంలోని పంచలింగాల,సుంకేసుల, ముడుమాల గ్రా మాల్లో ఉన్న మద్యం దుకాణాలు మంగళవా రం నుంచి మూసివేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత వీటిని తెరవనున్నారు.

సీనియర్ డాక్యుమెంట్ రైటర్ మృతి

కర్నూలు(సెంట్రల్): సీనియర్ డాక్యుమెంట్ రైటర్ నబీబాషా (54) అనారోగ్య సమస్యలతో సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇతను 1992 నుంచి ఇప్పటి వరకు డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్నారు. దాదాపు 32 ఏళ్లపాటు డాక్యుమెంట్లను రాసి ప్రజల మన్ననలను పొందాడు. కాగా, నబీబాషా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న డాక్యుమెంట్ రైటర్ల అసోసియేషన్ నాయకులు రెహమాన్, చాంద్‌బాష, అనుమంతరావు, రామకృష్ణ, చంద్రశేఖర్, శేషు, మహబూబ్‌బాష, మస్తాన్, మహ్మద్ రఫీ అయన మృతికి నివాళి అర్పించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సీఎం కృషి

- ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జేసీ, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి

చాగలమర్రి: రాష్ట్ర ప్రజలు, రైతులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, సాగునీటి ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్రామాలకు నిరంత, నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా 14 జిల్లాల్లో 28 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా రూ.138.00 కోట్ల వ్యయంతో ముత్యాలపాడు గ్రామంలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న 220/132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను కూడా ఉంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహూల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, సాగునీటి ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యను ఆళ్లగడ్డ పర్యటనలో సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఇచ్చిన మాట మేరకు విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేశారన్నారు. ఈ విద్యుత్తు ఉప కేంద్ర నిర్మాణం వచ్చే ఎడాది సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేసి వినియోగంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈలు శ్రీపతిరావు, రామకృష్ణ, ఈఈ ప్రభాకర్‌రెడ్డి, డీఈలు గోపినాథ్, ఏఈఈ అఖీల్, ఏఈ షాజహాన్, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, తహసీల్దార్ సుభద్రమ్మ, జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ షేక్.బాబులాల్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషు రమేష్, సర్పంచ్ శంకరమ్మబాయి, ఎంపీటీసీ వెంకటరాముడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామగుర్విరెడ్డి, మండల నాయకులు రహీమాన్, అంకాల్‌రెడ్డి, సుబ్బరాయుడు, కె.దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




సబ్‌స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

గడివేముల: వ్యవసాయం దండగ కాదు..పండగ కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పటిష్ట కార్యాచరణ చేపట్టారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని కొర్రపోలూరు గ్రామ సమీపంలో 220/132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం రూ.98.65 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి వర్చువల్ పద్ధతిలో తాడేపల్లి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ శామూన్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుడు డీఎస్ హబీబుల్లా, ఆర్‌డీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నంద్యాల వ్యవసాయ విభాగం అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.

ఇన్‌పుట్ సబ్సిడీ నివేదికలపై కసరత్తు

కర్నూలు(అగ్రికల్చర్): కరువు మండలాల్లో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందజేసేందుకు నివేదికలు తయారు చేయడంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు నిమగ్నమై ఉన్నారు. సవరించిన స్టేట్ డిజాస్టర్ రిలీఫ్‌ఫండ్ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతుల పేర్లు, ఆధార్, బ్యాంకు ఖాతా తదితర పూర్తి వివరాలతో ఈ నెల 29వ తేదీ సాయంత్రానికి నివేదికలు పంపాల్సి ఉంది. మంగళవారం సాయంత్రం నాటి కి 10 మండలాల నుంచి పూర్తి స్థాయి నివేదికలు వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని కరువు మండలాల నుంచి వచ్చిన నివేదికలను బుధవారం జిల్లా స్థాయిలో క్రోడికరించి కలెక్టర్ డాక్టర్ జి. సృజన ద్వారా ప్రభుత్వానికి పంపాల్సి ఉంది.

వెంకయ్య నగర్‌లో చోరీ



వేముల వాసు ఇంట్లో దొంగలు బీరువాను బద్దలుకొట్టి చోరీకి పాల్పడిన దృశ్యం

కర్నూలు : నగర శివారులోని బళ్లారి రోడ్డులో ఉన్న వెంకయ్య నగర్ (రిచ్‌మండ్ విల్లాస్)లో నివాసముంటున్న వేముల వాసు ఇంట్లో దొంగలు పడి అందిన మట్టుకు మూటగట్టుకుని ఉడాయించారు. ఈయన వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి అరుణాచలం వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి పడక గదిలో ఉన్న బీరువాను బద్దలుకొట్టి అందులో ఉన్న 4 తులాల బంగారం, 20 తులాల వెండి, కొంత నగదును మూటగట్టుకుని ఉడాయించారు. పక్కనే ఉన్న మరో రెండు ఇళ్లల్లోనూ చోరీకి విఫలయత్నం చేశారు. మంగళవారం తెల్లవారుజామున వాసు తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరచి ఉండటంతో ఆందోళనకు లోనై గదిలోకి వెళ్లి చూడగా బీరువాలోని సామాన్లన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. చోరీ జరిగిందని నిర్ధారించుకుని నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భూపాల్‌నగర్‌లో చైన్ స్నాచింగ్...

కర్నూలు మండలం భూపాల్‌నగర్‌లో గొలుసు దొంగ హల్‌చల్ సృష్టించాడు. గ్రామానికి చెందిన రవిశంకర్ భార్య మంజువాణి మంగళవారం ఉదయం ఇంటి ముందు కల్లాపి చల్లేందుకు శుభ్రం చేసుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఆమెను సమీపించి మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కుని ఉడాయించాడు. దొంగ దొంగ అని ఆమె అరిచేలోగా భర్త రవిశంకర్ గౌడ్ ఇంట్లో నుంచి బయటకు వచ్చి దొంగను వెంబడించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. వాహనం వేగం పెంచి కాలనీలోని మరో సందు గుండా కనిపించకుండా పోయాడు.

దరఖాస్తు గడువు పొడిగింపు

కర్నూలు(హాస్పిటల్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, జనరల్ హాస్పిటల్స్, నర్సింగ్ కళాశాలల్లో ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 370 పోస్టుల భర్తీకి గాను ముందుగా ఈ నెల 29వ తేదీ వరకు గడువు ఉందని, దరఖాస్తుదారులు ఎక్కువ మంది ఉన్నందున గడువు డిసెంబర్ 2వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు.

త్వరలో అమల్లోకి మెనూ యాప్

- బీసీ సంక్షేమ శాఖలో సంస్కరణలు



కలెక్టరేట్ సమీపంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం

కర్నూలు(అర్బన్): ప్రభుత్వ బీసీ వసతి గృహాలను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం పలు సంస్కరణలు తీసుకొస్తోంది. ఇందులో భాగంగా త్వరలో మెనూ యాప్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో 47 ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 10 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు వసతి పొందుతున్నారు. వసతి గృహ సంక్షేమాధికారులు రెగ్యులర్‌గా హాస్టల్‌కు వెళ్తున్నారా.. మెనూ అమలు చేస్తున్నారా.. విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారా.. తదితర అంశాలపై జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే వసతి గృహ సంక్షేమాధికారులకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ అమల్లో ఉంది. అలాగే విద్యార్థులు అందిస్తున్న మెనూకు సంబంధించి ఇప్పటి వరకు ఆయా వసతి గృహాల్లో తయారు చేసిన ఆహార పదార్థాల ఫొటోలను వాట్సాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే కొందరు హెచ్‌డబ్ల్యూఓలు పాత ఫొటోలను అప్‌లోడ్ చేస్తున్నారనే అనుమానంతో కొత్తగా మెనూ ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి సాంకేతికతను నిక్షిప్తం చేసి మరో యాప్‌ను అమల్లోకి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ యాప్‌ను ప్రారంభింపజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ యాప్ అమల్లోకి వస్తే నిబంధనలను ఉల్లంఘించకుండా ప్రభుత్వం రూపొందించిన మెనూను పక్కాగా అమలు చేయడంతో పాటు ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ముందస్తు సమాచారంతో రేషన్ పంపిణీ


- నిర్ణయించిన పాయింట్లలో ఎండీయూ వాహనాలు నిలిపేలా చర్యలు
- డిసెంబర్ నుంచి అమలు చేయనున్న అధికారులు
- జిల్లాలో 409 వాహనాల ద్వారా నిత్యావసరాల సరఫరా
- రేషన్‌కార్డు దారులకు బియ్యం, చక్కెరతో పాటు కందిపప్పు సరఫరా



ఎండీయూ వాహనం

కర్నూలు(సెంట్రల్): ఎండీయూ వాహనాల ద్వారా నిత్యావసరాలను ముందస్తు సమాచారం ఇచ్చి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అలాగే విలేజ్, వార్డు విజిలెన్స్ కమిటీల ద్వారా కొన్ని పాయింట్లను గుర్తించి నిర్దేశించిన తేదీ, సమయాల్లో కచ్చితంగా సంబంధిత ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డిసెంబర్ నుంచి ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. కర్నూలు జిల్లాలో 6.71 లక్షల రేషన్ కార్డులు ఉండగా.. మొత్తం 22,11,079 మంది సభ్యులు ఉన్నారు. 409 ఎండీయూ వాహనాల ద్వారా నిత్యావసరాలను పంపిణీ చేస్తున్నారు. అయితే ఎండీయూ వాహనాలు డోర్ డెలివరీ చేయడంలేదని, వాహనాలు ఎప్పుడు వస్తున్నాయో..వెళ్తున్నాయో తెలియడం లేదని కొన్ని ఫిర్యాదులు ప్రభుత్వాన్ని వెళ్లాయి. ఈ నేపథ్యంలో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి ఎండీయూ వాహనం కచ్చితంగా డోర్ డెలివరీ చేసేలా చర్యలు చేపడుతోంది. వాహనాలు వెళ్లే వీలు ఉండే వీధులు, కాలనీల్లోకి కచ్చితంగా వెళ్లి డోర్ డెలివరీ చేయాలి. వెళ్లలేని ప్రదేశాలు ఉంటే సమీపంలోకి వెళ్లాల్సి ఉంటుంది. ఇందుకోసం విలేజ్, వార్డు విజిలెన్స్ కమిటీల ద్వారా ఎండీయూ వాహనాలు 1-15 తేదీల మధ్య ఏ సమయంలో ఎక్కడ ఉంటే ప్రజలకు అనువుగా ఉంటుందో ముందుగా పాయింట్లను గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రామ, వార్డు విజిలెన్స్ కమిటీల్లో వీఆర్వో, ఎండీయూ ఆపరేటర్, వలంటీర్ ఉండి 10-15 ఇళ్లకు అనువుగా ఒక్కో పాయింట్‌ను గుర్తిస్తారు. ఆ పాయింట్‌లో ఏ రోజు..ఏ సమయంలో వాహనం ఉంటుందో కూడా ప్రజలకు తెలిసేలా చేస్తారు. తద్వారా వాహనాలు డోర్ డెలివరీ కోసం వెళ్లడంతోపాటు ఏ రోజు, ఏ సమయంలో ఎండీయూ వాహనం కార్డుదారులకు అందుబాటులోకి వస్తుందో ముందుగా తెలుస్తుంది. అందుకు అనుగుణంగా వినియోగదారులు రేషన్ సరుకులను తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

నిర్దేశించిన పాయింట్లలో వాహనాలు నిలపాలి



నిత్యావసరాల సరఫరాపై ఫిర్యాదులు వస్తుండడంతో ప్రభుత్వం స్పందించింది. కచ్చితంగా డోర్ డెలివరీకి ఆదేశాలు ఇచ్చింది. వాహనాలు వెళ్లలేని ప్రదేశాల సమీపంలోకి ఎండీయూ వాహనాలు వెళ్లాలి. ఇందుకోసం ఇక ఏ వాహనం ఏ రోజు..ఏ సమయంలో ఉండాలో నిర్దేశించే పాయింట్ల గుర్తిస్తున్నాం. డిసెంబర్ నుంచి ఆ పాయింట్లలోనే వాహనాలు కచ్చితంగా ఉండాలి. – ఎన్ఎస్ ఆచార్యులు, డీఎస్ఓ